BHARATH SAMACHAR DIGITAL

21, నవంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 2వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు. వాలంటరీ విభాగం జిల్లా అధ్యక్షుడు & బీసీ సెల్ ప్రెసిడెంట్ పోస్ట్ ప్రసాద్, వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కురుకుందు హరి, డోన్ పట్టణ యువజన అధ్యక్షుడు పూజారి వంశీ, 30వ వార్డ్ కౌన్సిలర్ రమణ కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని సంతకాలు నమోదు చేశారు.

© 2025 Bharath Samachar